షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 267 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 10 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 267 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 10 August 2024 PAGES : 8 PRICE : 5/-



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

## విద్యాసంస్థల్లో హిజాబ్‌లు ధరించొచ్చు

- సుప్రీం సంచలన తీర్పు
- విద్యార్థినులు ఏం ధరించాలో కాలేజీలు నిర్ణయిస్తే మహిళా సాధికారికత మాటేంటి
- కళాశాలలో అందరూ సమానమని, మతాల ప్రదర్శనకు అది వేదిక కాకూడదు
- "అమ్మాయిలు ఏం ధరించాలనేది వారి వ్యక్తిగత నిర్ణయం



## కాంగ్రెస్ పునాదులను బీజేపీ, జేడీఎస్ పెకిలించలేవు

- డిప్యూటీ సీఎం డీకే శివకుమార్
- తాము సిద్ధరామయ్య వెన్నంటి ఉంటాం
- కర్నాటకలో మరోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఐక్యంగా పనిచేస్తాం
- జేడీఎస్ పార్టీ అగ్రనాయకత్వం వారి ఎమ్మెల్యేలను ఎదిగేందుకు అనుమతించదు





## ఆరోగ్యశ్రీపై తప్పుడు ప్రచారం


- వైసీపీపై సత్య కుమార్ ధ్వజం
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులను ఇస్తుందని
- జగన్ ప్రభుత్వంలో ఏపీని పూర్తిగా అవినీతి మయం చేశారు
- అన్ని వ్యవస్థలను నాశనం చేశారు
- ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం నుంచి రూ.400 కోట్లను దారి మళ్లించారు

నెల్లూరు

ఆరోగ్యశ్రీని కూటమి ప్రభుత్వం తీసేస్తుందని కొంతమంది పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. శుక్రవారం నాడు నెల్లూరులో బీజేపీ కార్యకర్తల సమావేశం - మిగతా3లో

# చెల్లాచెదరైన కేడర్

వైసీపీ వైభవం కొట్టుకుపోతోంది. రానురానూ పరిస్థితి దయనీయంగా తయారవుతోంది. ఐదేళ్లపాటు ఎదురులేని దర్జా వెలగబెట్టిన పార్టీ, ఇప్పుడు దిక్కులు చూస్తోంది. వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్‌మెంబర్ అభ్యర్థి ఎటు చూసినా గిర్రున తిరుగుతూ కనిపించిన ఫ్యాన్ పవర్ కట్ అయ్యి కుదేలైపోయింది. కనిపించిందంతా బలమే అనుకుని మురిసిపోయింది. కానీ అదంతా వాపు అని ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది.





## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

- బంగ్లాదేశ్‌లో హిందువుల మైనారిటీల కోసం కేంద్రం చొరవ..
- కమిటీని ఏర్పాటు చేసిన హోంమంత్రిత్వ శాఖ
- మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఐదుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ
- భారతీయులు, హిందువులు, మైనార్టీల భద్రతను పర్యవేక్షించనున్న కమిటీ
- బంగ్లాదేశ్‌లో హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు

## వైసీపీకి మరో గట్టి షాక్... కీలక నేత రాజీనామా

- వైసీపీని వీడిన ఆళ్ల నాని
- వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన
- జగన్ మంత్రివర్గంలో ఆరోగ్య శాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా పనిచేసిన ఆళ్ల నాని



## ఏపీలో విత్తనాల కొరత లేదా?

### ఏపీ ప్రభుత్వానికి షర్మిల సూటి ప్రశ్నలు

అమరావతి

విత్తనాల కోసం రైతులు తిప్పలు పడుతున్నారని.. క్యూలైన్లు కడుతుంటే ప్రభుత్వానికి కనిపించట్లేదా అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. విత్తనాల కొరతపై వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఇచ్చిన వివరణ తలా తోక లేకుండా ఉందని విమర్శించారు. సాగర్ కుడికాలువ కింద రైతులకు విత్తన - మిగతా3లో




# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నిధుల పెంపు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- రూ.250 మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలకు పెంచుతున్నట్టు ప్రకటన
- జనాభా ఆధారంగా నిధులు కేటాయింపు..
- "ప్రతీ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- ఆ రోజు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీలకు నిధుల కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు
- పంచాయతీల్లో ఆగస్టు 15న వేడుకల నిర్వహణకు ఇచ్చే మొత్తాన్ని గణనీయంగా పెంచుతున్నాం.



అమరావతి

గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు వేడుకల నిర్వహణ కోసం పంచాయతీలకు నిధులు పెంచినట్లు తెలిపారు. మైనర్ పంచాయతీలకు రూ.100 నుంచి రూ.10 వేలు, మేజర్ పంచాయతీలకు రూ.250 నుంచి రూ.25 వేలకు పెంచినట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకూ ఇదే విధంగా నిధులు ఇస్తామన్నారు. స్వాతంత్ర్య - మిగతా3లో



## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్‌తో ఏపీ ఎంపీలు పురందేశ్వరి, దగ్గుమళ్ల ప్రసాదరావు భేటీ

- రాష్ట్రంలోని మామిడి రైతుల సమస్యలపై వినతిపత్రం సమర్పణ
- తోతాపురి మామిడికి రూ.25 వేల మద్దతు ధర ఇవ్వాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

## పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బారాయుడిని చంపేశారు

- నంద్యాల జిల్లాలో వైసీపీ కార్యకర్త హత్య
- కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- ఏజెంటుగా కూర్చున్నందుకు చంపేశారని ఆగ్రహం
- పోలీసుల సమక్షంలోనే హత్యాకాండ జరిగిందని ఆరోపణ
- చంద్రబాబు, లోకేశ్ లను కూడా ముద్దాయిలుగా చేర్చాలని డిమాండ్

నంద్యాల

నంద్యాల జిల్లా సీతారామాపురంలో హత్యకు గురైన వైసీపీ కార్యకర్త పెద్దసుబ్బారాయుడు కుటుంబాన్ని మాజీ సీఎం జగన్ ఈ మధ్యాహ్నం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బారాయుడిని చంపేశారని వెల్లడించారు. పెద్దసుబ్బారాయుడి భార్యపై కూడా దాడి చేశారని మండిపడ్డారు. నిందితులు పారిపోవడానికి పోలీసులు సహకరించారని ఆరోపించారు. నిందితుల కాల్ డేటా చూస్తే ఎవరు - మిగతా3లో



# ఏపీలో విత్తనాల కొరత లేదా..?

-మొదటిపేజీ తరువాయి

కొరత లేదని గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పగలరా..? అని నిలదీశారు. కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు.

"పల్నాడు జిల్లాలో కౌంటర్ల దగ్గర రైతుల పడుతున్న కష్టాలు మీకు కనిపించడం లేదా..? సంబంధిత శాఖ మంత్రిగా నేరుగా పరిస్థితి చూసే మాట్లాడుతున్నారా.. ? రాత్రంతా క్యూలైన్లో రైతులను నిలబెట్టడమా మీ ఎన్డీఏ ప్రభుత్వ కట్టుబడి ఇదేనా.. ? సంక్షోభం నుంచి సంక్షేమం అంటే కుండపోత వర్షంలో మహిళలను ఇబ్బందులు పాలు చేయడమే కాబోలు! రైతుల గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పే దమ్ము లేక కుటుంబాన్ని గుంజుతున్నారు. ప్రభుత్వానికి రైతు సంక్షేమం పట్టకనే కదా.. మీకు పట్టం కట్టింది. మాజీ సీఎం జగన్ నిండా ముంచారు అనే కదా 11 సీట్లకు పరిమితం చేసింది. మోసం చేశారు అనే కదా కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. రైతులను వ్యతిరేకించే బీజేపీతో మీరు కూటమి కట్టి, పక్షపాతిగా ఉంటామని హామీలు ఇచ్చి, గద్దెనెక్కి, ఇప్పుడు వాళ్లను వర్షంలో నిలబెట్టారు. ఇది మీ సర్కారుకి న్యాయమా..? నాట్లు వేసిన 130 రోజుల్లోనే పంట చేతికి వస్తుందని జేజీఎల్:384 రకం విత్తనాలను కావాలని అడగటం రైతులు చేసిన పాపం అంటారా మంత్రిగారు ! రైతు అడిగింది ఇవ్వాలని హక్కుగా మేము ప్రశ్నిస్తే.. రెచ్చ గొట్టినట్లు ఎలా అవుతుందో, వ్యవసాయ శాఖ మంత్రిగారు సమాధానం చెప్పాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

**ప్రత్యేక జీవనశైలి ఆదివాసీల సొంతం**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన బిడ్డలకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అపురూపం ఆదివాసి సంస్కృతి అని కొనియాడారు. సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవనం.. విలక్షణమైన ఆహార్యం.. గొప్ప ఐక్యత, అడవితల్లి ఒడిలోనిత్యం ఒదిగి సాగే పయనం.. ఇలా ప్రత్యేక జీవనశైలి ఆదివాసీల సొంతమన్నారు. తమ సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ.. భవిష్యత్తుపై కోటి ఆశలు పెట్టుకుని,




మనుగడ సాగిస్తున్న అడవి బిడ్డల జీవితాలపై నేటి ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని వెల్లడించారు. కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోని గిరి పల్లెలు, సంపూర్ణంగా అందని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు, దయనీయంగా కొనసాగుతున్న గిరిజనుల జీవనం,కాలినడకలు.. డోలీ మోతలు.. విద్య, వైద్యం, రోడ్లు, రవాణా అంతంతమాత్రం. ఇది మన రాష్ట్రంలో గిరిజనాభివృద్ధి అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

మరోవైపు అంతర్జాతీయ గిరిజన దినోత్సవం గిరిజనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకోష్ అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ (ట్విట్టర్) ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ... "జనజీవన ప్రధాన స్రవంతిలో గిరిజనులు భాగస్వాములు కావాలనేది తెలుగుదేశం పార్టీ మూల సిద్ధాంతాలలో ఒకటి.. అందుకే నాటి తెలుగుదేశం హాయంలో వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాల పెంపు కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశాం. గిరిజనుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందించామని, అరకు కాఫీకి, గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపుకోసం ప్రోత్సాహాన్ని అందించాం. గిరిజన జాతులను కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని సమున్నతంగా నిలబెట్టడమేనని.. రాబోయే రోజుల్లో కూడా గిరిజన వర్గాలకు అన్ని విధాలుగా ఆసరాగా నిలబడతామని, గిరిజనులకు, వారి బిడ్డలకు మంచి భవిష్యత్‌ను అందిస్తామని తెలియజేస్తున్నాము" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

**ఎంత కష్టమైనా.. చెదరని ఆత్మవిశ్వాసం వారి సొంతం: లోకేష్**

స్వచ్ఛమైన మనసులు... ప్రకృతిని ప్రేమించే మనుషులు. సమాజానికి ప్రకృతి సంపద పంచడమే తప్ప తిరిగి ఏమీ ఆశించని ఆదివాసీలు వ్యక్తిత్వం నిత్యస్ఫూర్తి అని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన సోదరసోదరీమణులకు తన శుభాకాంక్షలు అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. "వారు అడవితల్లి బిడ్డలు. అటవీ ఉత్పత్తులే ప్రధాన జీవనాధారం. ఎంత కష్టమైనా.. చెదరని ఆత్మవిశ్వాసం వారి సొంతం. కాగా.. తరాలు మారుతున్నా.. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా.. వారి తలరాతలు మాత్రం మారడం లేదు. కనీస రహదారులు లేక.. సక్రమంగా వైద్యసేవలు అందకే... ఇప్పటికీ ఎన్నో గిరిజన గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జిల్లాకు ఐటీడీఏ సైతం దూరమైన దుస్థితి నెలకొంది. సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లడంతో అభివృద్ధి కనుమరుగైంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైనా.. తమ అభివృద్ధిపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని గిరిజనం వేడుకుంటోంది" అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

**అచ్చెన్న శుభాకాంక్షలు...**

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. గిడుగు రామ్మూర్తి పంతులు స్ఫూర్తితో ఆదివాసీల సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. ఆదివాసీల సంస్కృతికి నిదర్శనమైన 'ఆదివాసీల భాష'ను సంరక్షించి సవర భాషకు లిపిని నిక్షిప్తం చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు గారి స్ఫూర్తితో ఆదివాసీల సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేస్తామని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిపుత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైసీపీకి మరో గట్టి షాక్... కీలక నేత రాజీనామా

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన తర్వాత ఆ పార్టీకి అన్నీ ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. అసలే వైసీపీ ఓడిపోయిందని.. పార్టీని గాడిలో పెట్టడానికి నానా తిప్పలు పడుతున్న అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నేతలు దిమ్మతిరిగే షాకులిస్తున్నారు. ఒకరా ఇద్దరా పదుల సంఖ్యలో ముఖ్య నేతలు, మాజీలు రాజీనామా చేసేసి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల్లో చేరిపోతున్నారు. ఇంకొందరు రాజీనామా చేసి కండువా కప్పుకోవడానికి మంచి రోజు కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు మాజీలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లో సీనియర్ నేత, జగన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా ఉన్న ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) రాజీనామా చేసి బాంబ్ పేల్చారు. ఏపీలో వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు రాజీనామా బాట పడుతున్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు రాజీనామా చేసిన 48 గంటల్లో మరో మాజీ ఎమ్మెల్యే పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఏలూరు జిల్లాకు చెందిన మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) వైసీపీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా అధ్యక్ష పదవితో పాటు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను పంపించారు. జగన్ మంత్రివర్గంలో ఆళ్ల నాని వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా పనిచేశారు. అయితే, ఇటీవల జరిగిన



అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు ఏకంగా పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు.

**ఎందుకు.. ఏమైంది..!?**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లో వైసీపీకి పెద్ద దిక్కుగా ఉన్న ఆళ్ల నాని పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఏలూరు జిల్లా అధ్యక్ష పదవితో పాటు నియోజకవర్గ ఇంఛార్జ్ పదవికి కూడా ఆళ్ల రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇకపై తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నాని పంపారు. అయితే.. గత కొన్ని రోజులుగా పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల నాని అసంతృప్తిగా ఉన్నట్లు వైసీపీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ విషయాలపై నాని గానీ.. ఆయన ప్రధాన అనుచరులు, ద్వితియ శ్రేణి నేతలు ఎక్కడా స్పందించం లేదు. రాజీనామాను వైసీపీ హైకమాండ్ అంగీకరిస్తుందా లేకుంటే తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించి వైఎస్ జగన్ బుజ్జగిస్తారా..? అనేది తెలియట్లేదు.

**వైఎస్ కుటుంబానికి..!**

ఆళ్ల నాని.. వైఎస్ కుటుంబానికి వీరవిధేయుడు. వైఎస్ జగన్ రెడ్డికి కూడా అత్యంత నమ్మకస్తుడు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసిన ఆయన విజయం సాధించారు. వైఎస్సార్ మరణాంతరం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ తరఫున తొలిసారి పోటీచేసిన నాని.. 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బడేటి కోట రామారావు చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. వైఎస్ ఫ్యామిలీకి సన్నిహితుడు కావడంతో 2017లో ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారు జగన్. 2019 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేసిన నాని.. 4,072 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అటు వైసీపీ కూడా 151 సీట్లతో అధికారంలోకి రావడంతో మంత్రి వర్గంలో ఆళ్లకు చోటు దక్కింది. డిప్యూటీ సీఎంతో పాటు ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య శాఖ మంత్రి పదవి దక్కించుకున్నారు. అయితే.. 2024 ఎన్నికల్లో నాని ఘోర పరాజయం పాలయ్యారు. మొదట్లో కాస్తో కూస్తో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. గత కొన్ని రోజులుగా పూర్తిగా దూరమయ్యారు. ఇప్పుడు ఏకంగా వైసీపీకే రాజీనామా చేసేశారు. నాని తదుపరి కార్యాచరణ ఏంటి అనేదానిపై క్లారిటీ లేదు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నిధుల పెంపు

-మొదటిపేజీ తరువాయి

దినోత్సవం రోజున పాఠశాలల్లో డిబేట్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించాలి. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి.. బహుమతులు ఇవ్వాలి. ఆగస్టు 15న పాఠశాలల్లో స్వాతంత్ర్య సమరయోధులను, రక్షణ రంగంలో పని చేసిన వారిని, పారిశుద్ధ్య కార్మికులను సత్కరించాలి. పిల్లలందరికీ చాక్లెట్లు, బిస్కెట్లు ఇవ్వాలి అని పవన్ సూచించారు.

స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేశారు. గ్రామగ్రామాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇక వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంచుతున్నట్టు వెల్లడించారు. ఆగస్టు 15 కార్యక్రమాలకు ప్రస్తుతం అధికారికంగా ఇస్తున్న రూ.100, రూ.250 మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలకు పెంచుతున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం కీలక ప్రకటన వెలువడింది.

**జనాభా ఆధారంగా నిధులు కేటాయింపు..**

"ప్రతీ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి. ఆ రోజు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీలకు నిధుల కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. పంచాయతీల్లో ఆగస్టు 15న వేడుకల నిర్వహణకు ఇచ్చే మొత్తాన్ని గణనీయంగా పెంచుతున్నాం. ఇప్పటి వరకు మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇచ్చేవారు. ఇప్పుడు ఆ మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2011 జనాభా ఆధారంగా 5 వేలులోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 వేలు, 5 వేలు పైబడి జనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు అందిస్తాం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

**ఘనంగా వేడుకలు..**



ప్రభుత్వం కేటాయించే నిధులతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు కూడా ఇదే విధంగా రూ.10 వేలు, రూ.25 వేలు చొప్పున నిధులు అందజేస్తామని అన్నారు. పవన్ కళ్యాణ్‌ను ఇటీవల పలువురు సర్పంచులు కలిసిన సందర్భంలో స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే నిర్వహణ కూడా కష్టంగా ఉందని చెప్పారు. జెండా పండుగను ఘనంగా చేసేందుకు కూడా తగినన్ని నిధులు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి పంచాయతీలకు ఎంత మొత్తాలు ఇస్తున్నదీ తెలియచేయాలని అధికారులకు పవన్ ఆదేశాలు జారీ చేశారు. గత 34 ఏళ్లుగా రూ.100, రూ.250 చొప్పునే అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అయితే ఆ స్వల్ప మొత్తాలతో కార్యక్రమాల నిర్వహణ సాధ్యం కాదని, ఈ వేడుకలను పంచాయతీ సర్పంచులు, సిబ్బంది ఘనంగా చేపట్టాలంటే తగిన మొత్తం ఇవ్వాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ స్పష్టం చేశారు. ఆ మేరకు రూ.10 వేలు, రూ.25 వేలు అందజేయాలని నిర్ణయించారు. పంచాయతీల అధ్వర్యంలో ఆగస్టు 15, జనవరి 26 నాటి కార్యక్రమాలు ఏ విధంగా చేయాలో కూడా మార్గదర్శకాలు జారీ చేశారు. జాతీయ పండుగలైన స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల విశిష్టత ఉట్టిపడేలా కార్యక్రమాల నిర్వహించాలని సూచించారు.

పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 15 విశిష్టత, రాజ్యాంగం విలువ, స్థానిక సంస్థల పాలన లాంటి అంశాలపై వ్యాస రచన, క్విజ్, డిబేట్ లాంటి పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. ఆటల పోటీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోటీల నిర్వహణలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని సూచించారు. బహుమతులు అందించాలని, పంచాయతీ పరిధిలోని స్వతంత్ర సమరయోధులు, రక్షణ రంగం నుంచి వచ్చివారినీ, పారిశుధ్య కార్మికులను సత్కరించాలంటూ కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ఇక పాఠశాలలు, అంగన్వాడీల్లోని పిల్లలకు మిఠాయిలు, చాక్లెట్లు అందించాలని, పారిశుధ్యంపై మహాత్మా గాంధీజీ చెప్పిన మాటలతో ప్రమాణం చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ తో ఏపీ ఎంపీలు పురందేశ్వరి, దగ్గుమళ్ల ప్రసాదరావు భేటీ

ఏపీ ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుమళ్ల ప్రసాదరావు నేడు ఢిల్లీలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిశారు. రాష్ట్రంలోని మామిడి రైతుల సమపై వారు కేంద్రమంత్రికి వినతిపత్రం అందించారు. తోతాపురి మామిడిని కనీస మద్దతు ధరల జాబితాలో చేర్చాలని కోరారు. టన్ను తోతాపురి మామిడికి రూ.25 వేలు మద్దతు ధర ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు ఎంపీల వెంట రైతు ప్రతినిధులు కూడా ఉన్నారు. వారు చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఎదుట ప్రస్తావించారు. మాంగో పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్ గా మారి రైతులను దోచుకుంటున్నాయని ఆరోపించారు. ఏపీ కేంద్రంగా జాతీయ మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ ప్రతినిధి బృందం వినతుల పట్ల శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. ప్రధానితో చర్చించి ఏపీలోని మామిడి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బారాయుడిని చంపేశారు: జగన్

-మొదటిపేజీ తరువాయి

చేయించారో అర్థమవుతోందని, ఈ కేసులో చంద్రబాబు, లోకేశ్ లను కూడా ముద్దాయిలుగా చేర్చాలని జగన్ డిమాండ్ చేశారు. ఏజెంటుగా కూర్చున్నందుకు హత్య చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు మీటింగ్ లు పెట్టి, చంపాలని చెబుతున్నారని, హత్య చేయించిన వారిని కూడా జైల్లో పెట్టాలని అన్నారు. సీతారామాపురం గ్రామంలో అవాంఛనీయ ఘటనలు జరుగుతాయని తెలిసి కూడా ఎందుకు అదనపు బలగాలను దించలేదని ప్రశ్నించారు. ఆ తర్వాత ఎస్పై సమక్షంలోనే మారణకాండకు దిగారని, నిందితులు గ్రామం వదిలి వెళ్లిపోయేవారకు వారిని పట్టుకునేందుకు పోలీసులు ఎందుకు ప్రయత్నించలేదని నిలదీశారు. ఏపీలో రెడ్ బుక్ పాలన కొనసాగుతోందని, ఆధిపత్యం కోసం హత్యలు చేస్తున్నారని జగన్ వ్యాఖ్యానించారు. సీతారామాపురం ఘటనపై హైకోర్టుకు వెళతామని, అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళతామని స్పష్టం చేశారు.

## ఆరోగ్యశ్రీపై తప్పుడు ప్రచారం..

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సత్య కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వంలో ఏపీని పూర్తిగా అవినీతి మయం చేశారని.. అన్ని వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం నుంచి రూ.400 కోట్లను దారి మళ్లించారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. ప్రభుత్వ శాఖలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. జగన్ ప్రవేశపెట్టిన జె బ్రాండ్ మద్యం వల్లే రాష్ట్రంలో పలువురు కిడ్నీ, లివర్ వ్యాధుల బారిన పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని తీసేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని... ఆరోగ్యశ్రీ పేరుని మాత్రమే మార్చామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ఏపీలో జగన్‌ను ప్రజలు ఎవరూ నమ్మడం లేదన్నారు. చివరికి ఆయన తల్లి, చెల్లి కూడా నమ్మడం లేదని విమర్శించారు. అందుకే ఢిల్లీ వెళ్లి అబద్ధాల డ్రామా ప్రారంభించారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులను ఇస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మరింత ప్రగతిని సాధిస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసమే చట్టంలో సవరణలు చేస్తోందని.. దీనిని వైసీపీ వ్యతిరేకించిందని గుర్తుచేశారు. దేశంలో రక్షణ శాఖ, రైల్వేల తర్వాత వక్ఫ్ వద్దే అధికంగా భూములు ఉన్నాయని చెప్పారు. దేశంలో 9 లక్షల ఎకరాల భూములు వక్ఫ్ బోర్డుకు ఉన్నాయని.. వాటి ఆస్తుల పరిరక్షణ కోసమే కొత్త సవరణలని కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తోందని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు



## చెల్లాచెదరైన కేడర్

ఉత్తరాంధ్రలో వైసీపీ వైభవం కొట్టుకుపోతోంది. రానురానూ పరిస్థితి దయనీయంగా తయారవుతోంది. ఐదేళ్లపాటు ఎదురులేని దర్జా వెలగబెట్టిన పార్టీ, ఇప్పుడు దిక్కులు చూస్తోంది. వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్‌మెంబర్ అభ్యర్థి ఎటు చూసినా గిర్రున తిరుగుతూ కనిపించిన ఫ్యాన్ పవర్ కట్ అయ్యి కుదేలైపోయింది. కనిపించిందంతా బలమే అనుకుని మురిసిపోయింది. కానీ అదంతా వాపు అని ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది.

ఎన్నికలలో గెలుపు ఓటములు సహజం. 2014లోనూ వైసీపీ ఓటమిపాలైంది. అయితే ఆనాడు పార్టీ నాయకుల్లోగానీ, కార్యకర్తల్లో గానీ, జగన్ అభిమానుల్లో గానీ ఎక్కడా ఇంత నీరసం చూడలేదు. ఓటమి వచ్చినా, ఐదేళ్లపాటు రెట్టించిన ఉత్సాహంతో పనిచేశారు. క్షేత్రస్థాయిలో నిజమైన ప్రతిపక్షం అనిపించారు. ఈసారి ఓటమితో దానికి పూర్తిగా భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. అప్పుడు జగన్మోహన రెడ్డి అనే వ్యక్తి గురించి ఎవరికీ ఏమీ తెలియదు. బోలెడన్ని ఆశలు భ్రమలు ఉండేవి కాబోలు అని విశ్లేషకులు చెబుతుంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌పై ఓ అంచనాకు వచ్చారని చెబుతున్నారు. జనాలకే కాదు సొంత పార్టీ నేతలకి కూడా వాస్తవం తెలిసి వచ్చిందని అంటున్నారు. ఇలా పార్టీకి దూరంగా ఉంటున్న వారిలో ఉత్తరాంధ్ర నేతలు మొదటి స్థానంలో ఉన్నారు. ఉత్తరాంధ్రలో 2014లో 9 మంది ఎమ్మెల్యేలు వైసీపీ తరఫున గెలిస్తే ఈసారి ఆ సంఖ్య రెండుకు పడిపోయింది. అదీ ఏజెన్సీలోని పాడేరు, అరకు సీట్లే. మొత్తం 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 32 సెగ్మెంట్‌లలో భారీ ఓటమి ఎదుర్కొంది. సోషల్ ఇంజినీరింగ్ పేరుతో ఎక్కడెక్కడి నుంచో అభ్యర్థులను తీసుకొచ్చి ఎన్నికల్లో పోటీ చేయించారు. ఓడిపోయిన తర్వాత వాళ్లంతా సొంత ప్రాంతాలకు వెళ్లిపోవడంతో చాలా నియోజకవర్గాల్లో వైసీపీకి ఇన్‌ఛార్జ్‌లు లేని పరిస్థితి ఉంది.

శ్రీకాకుళం జిల్లాను పరిశీలిస్తే పాతపట్నంలో రెడ్డి శాంతి ఓటమి అందరూ ఊహించిందే. ముందు నుంచి ఆమెపై వ్యతిరేకత ఉంది. పాతపట్నంలో వైసీపీ నాయకులెవరూ ఆమెను ఇన్చార్జ్ అంగీకరించడం లేదు. కొత్తవారిని పెట్టాలని కోరుతున్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఉన్నప్పటికీ కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తే బాగుంటుందనే సూచనలు వినిపిస్తున్నాయి. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ రెబల్‌గా పోటీ చేసిన గాంధీ, చింతాడ రవికుమార్‌లో ఒకరికి బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ ఉంది. టెక్కలిలో దువ్వాడ శ్రీనివాస్ తప్ప జగన్‌కు మరో నేత కనిపించలేదు. కింజరాపు కుటుంబాన్నే టార్గెట్ చేసిన ఈయనకు ఓటమి తప్పలేదు. ఇక్కడ పేరాడ తిలక్‌ను నియమిస్తే పార్టీ మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని కేడర్ అభిప్రాయం. శ్రీకాకుళం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఉన్న ధర్మాన ప్రసాదరావు రిటైర్మెంట్ మూడ్‌లో ఉన్నారు. కుమారుడు రామ్‌మనోహర్ నాయుడు పొలిటికల్ కెరీర్ నిర్మించే పనిలో పడ్డారు. వైసీపీలో ఉండే ఆలోచనే లేదని తెలుస్తోంది. దీంతో ఇక్కడ కూడా పార్టీ కొత్త వారికి ఛాన్స్ ఇస్తే బాగుంటుందనే మాట వినిపిస్తోంది. ఎచ్చెర్లలో ముందు నుంచి మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మీద తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ అసంతృప్తే బీజేపీని గెలిపించింది. కిరణ్‌ను తప్పిస్తే తప్ప అక్కడ పార్టీ బాగుపడే సూచన కనిపించడం లేదంటున్నారు నేతలు. మాజీ ఎమ్మెల్యే కళావతి స్థానంలో మార్పు అవసరం అని క్యాడర్ చెబుతోంది.కొత్త నీరు వస్తేనే పార్టీ బతుకుతుందని వారి ఆలోచన. రాజాంలో మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులను మార్చి రాజేష్‌కు అవకాశం ఇచ్చారు. ఓడిపోయిన తర్వాత ఆయన ఎక్కడ ఉన్నారో కనిపించడం లేదని కేడర్ ఫిర్యాదు చేస్తోంది. ఇక్కడకూడా గట్టి నాయకుడ్ని నియమించాలని సూచిస్తున్నారు. . నరసన్నపేటలో ధర్మాన కృష్ణదాస్ చురుకుగానే ఉన్నారు. కానీ కేడర్ మార్పు కోరుతోంది. మొన్నటి ఎన్నికల్లో సెకెండ్ క్యాడర్ టీడీపీకి వెళ్లిపోయింది. సో.. ఇక్కడ కూడా నియోజకవర్గ ఇన్చార్జ్ మార్పు కోరుతున్నారు. పలాసలో డా.సీదిరి అప్పలరాజు బలమైన నాయకుడు. ఆయన నాయకత్వంలో పార్టీ యాక్టివ్‌గానే ఉంది. నిరాశాజనక వాతావరణంలోనూ పార్టీ చురుకుగా పనిచేస్తోందని అంటున్నారు. ఆయనపై నియోజకవర్గం లీడర్లు కూడా సానుకూలంగానే ఉన్నారు. ఇచ్ఛాపురం నుంచి పోటీ చేసిన పిరియా విజయ ఓటమితో డీలా పడిపోయారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు కొంత హడావిడి చేస్తున్నట్టు కనిపిస్తోంది.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 10.08.24 శనివారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జిల్లాలో ఇళ్ళ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్ట్ 9)**

రాష్ట్ర ప్రభుత్వానికి హౌసింగ్ ప్రాధాన్యతా అంశమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దృష్ట్యా జిల్లాలోనూ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి (స్టేజ్ కన్వర్షన్) కనిపించాలని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె హౌసింగ్, ఆర్.డబ్ల్యు.ఎస్., డి.ఆర్.డి.ఏ., మెప్మా, డ్వామా, జడ్పీ ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. హౌసింగ్ నిర్మాణానికి అవసరమైన ఇసుక, తదితర మెటీరియల్, ఆర్థికపరమైన అంశాలలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎం.పి.డి.ఓ.లు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు లేఔట్లకు స్పెషల్ ఆఫీసర్లుగా ఉంది ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు.

ప్రతివారం జిల్లా స్థాయిలో తాను కూడా పురోగతిని సమీక్షిస్తానని తెలిపారు. స్థల, ఆర్థిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు ఈ దిశగా మండలాల వారీగా పరిస్థితిని ఆమె సమీక్షించారు. ఇళ్ల లబ్దిదారులలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఉంటే వారికి రావలసిన ఆర్థిక సహాయాన్ని బ్యాంకులు త్వరగా మంజూరు చేసేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

4

# వైభవంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ సోదరి నిశ్చితార్థ వేడుక

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 9)**

పొదిలి పట్టణంలోని శ్రీ మంజునాథ ఎసి ఫంక్షన్‌హాలులో అట్టహాసంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) సోదరి నీతు



కుమారి, రాజ్‌కుమార్‌ల నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి, సోదరుడు కందుల రామిరెడ్డి, కందుల సుబ్బారెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, గునుపూడి భాస్కర్, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాటూరి నారాయణ ప్రతాప్, (తరువాయి 4లో...)



# పంచాయతీలో అవినీతి పై విచారణ చేపట్టిన విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

## విచారణకు హాజరైన సర్పంచ్, ఇతర అధికారులు
## త్వరలో విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కి సమర్పిస్తానన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 9)**

ప్రభుత్వ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచ్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సింగరాయకొండ గ్రామ పంచాయతీకి చెందిన జనసేన నాయకుడు అయినాబత్తిన రాజేష్ ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ విజిలెన్స్ విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఇచ్చిన ఆదేశాలతో విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆరవ కుమార్ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. గత కొంత కాలంగా సింగరాయకొండ గ్రామ పంచాయతీలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై చేస్తున్న పోరాటంలో అధికారుల పై చర్యలకు పరిమితమైన విచారణ సరి కాదని నిధుల దుర్వినియోగానికి కారకులైన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవడానికి విజిలెన్స్ విచారణ ఒకటే మార్గంగా భావించి జనసేన కోరిన నేపథ్యంలో విచారణ అధికారి సింగరాయకొండ గ్రామ పంచాయతీ లో పై ఆరోపణలకు బాధ్యులని భావించి అధికారులు, సిబ్బంది, సర్పంచ్, ఫిర్యాదు దారులకు నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయానికి ఉదయం 10 విచారణ అధికారి ఆరవ కుమార్ చేరుకుని విచారణ ప్రక్రియ మొదలు పెట్టారు. ఈ విచారణకి గ్రామ పంచాయితీ సర్పంచ్ తాటిపర్తి వనజ, పంచాయితీ మాజీ కార్యదర్శులు రామ మోహన్, శరత్ బాబు, మాజీ సింగరాయకొండ ఇవో ఆర్డి అంజలి దేవి, డివిజనల్ పంచాయితీ అధికారి శోభన్ బాబు, జె ఇ శ్రీహరి,ఆర్‌డబ్లూ ఏఈ కిషోర్ ,గ్రామ పంచాయతీ మాజీ జూనియర్ అసిస్టెంట్ శైలజ, అయినాబత్తిన రాజేష్ ప్రతినిధిగా (తరువాయి 4లో...)

# ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు కార్లు, టాటా ఏసీ వ్యాన్ ఢీ
## పలువురికి తీవ్ర గాయాలు

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఆగస్టు 9)**

త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామం వద్ద రెండు కార్లు, టాటా ఏసీ వ్యాన్ ఢీకొని మూడు వాహనాల్లో ప్రయాణిస్తున్న వ్యక్తులకి తీవ్ర గాయాలు అయ్యాయి. శుక్రవారం సాయంత్రం అనంతపురం గుంటూరు జాతీయ రహదారి పై ఈ ప్రమాదం జరిగింది. టాటా ఏసీ వ్యాన్ వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో రెండు కార్లు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయి. టాటా ఏసి వ్యాన్ డ్రైవర్ సాయి, కారులో ఉన్న వ్యక్తి సాయికుమార్‌రెడ్డి, విజయ్‌కి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న త్రిపురాంతకం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
## ఘనంగా ప్రపంచ అదివాసి దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 9)**



గిరిజనుల సమగ్ర అభివృద్ధికి, వారి అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ, సచివాలయాల మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పునరుద్ఘాటించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఒంగోలులోని గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వి తమీమ్ అన్సారియాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అంబేద్కర్ ఇతర గిరిజన స్వాతంత్ర్య పోరాట వీరులచిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొన్నలూరు, కనిగిరిలో గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన గురుకులాలలోని పెండింగ్ పనులను తమ ప్రభుత్వమే పూర్తి చేసే విద్యార్థులకు త్వరలో అందుబాటులోకి తెస్తుందన్నారు. గిరిజనులలో అక్షరాస్యత పెంచేలా ప్రత్యేక దృష్టి పెడతామని మంత్రి చెప్పారు. ఎస్సి, ఎస్టిలకు గతంలో తమ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను మరింత ప్రయోజనం కల్పిస్తూ పునరుద్ధరిస్తామన్నారు. హాస్టళ్లను గురుకులా లుగా మార్చిన చోట తలెత్తుతున్న పరిపాలనా పరమైన సమస్యలను శాఖా మంత్రితో మాట్లాడి పరిష్కారమయ్యేలా చూస్తామని మంత్రి ప్రకటించారు. రీజినల్ ఆఫీసును జిల్లాలో ఏర్పాటు చేసేలా కూడా మాట్లాడుతావన్నారు. ఇన్ని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. శ్రీశైలం వెళ్లే మార్గాన్ని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిస్తామని చెప్పాడు. అర్హులైన గిరిజనులకు ఆర్‌సిఎఫ్‌ఆర్ పట్టాలు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో గిరిజన మ్యూజియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు సంబంధించిన అంచనాలను అధికారులు ఇప్పటికి రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఒంగోలులోని గిరిజన భవనానికి ఫర్నిచర్, పూర్తి స్థాయిలోకి అందుబాటులోనికి తీసుకు వస్తామన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అన్ని కులాలు సాధికారత సాధించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని మంత్రి వివరించారు. ఈ క్రమంలోనే డి.ఎస్.సి. కోసం ఎస్.టి. అభ్యర్థులకు ఉచితంగా మపతి, శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అందరికి ఆధార్ కార్డులు ఉండేలా ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గిరిజన యువతకు అవసరమైన శిక్షణ ఇచ్చి ఉపాది అవకాశాలు కల్పిస్తామన్నారు. 2047 నాటికి జిల్లా సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టామని చెప్పారు. ఈ క్రమంలో గిరిజనులు కూడా అభివృద్ధి ఫలాలు అందుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయిలోని సమస్యలను (తరువాయి 4లో...)

# పంచాయతీలో అవినీతి పై విచారణ చేపట్టిన విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

వసంత య్యా, మరి కొందరి తో విచారణ అధికారి సింగరాయకొండ గ్రామ పంచాయతీలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాల పై ఒక్కొకరి నుండి లిఖిత పూర్వకంగా స్టేట్ మెంట్ లు తీసుకుని వారిని ఒక్కొక్కరిని వ్యక్తిగతంగా విచారించారు. ప్రత్యేకిం చి నిధుల దుర్వినియోగం గురించి, నిధులు పక్కదారి పట్టిన ఆరోపణల పైవిచారణ అధికారి వివరణ కోరినట్లు తెలిసింది. గ్రామ పంచాయతీ పరిపాలన కి సంబంధించిన వ్యవహారాలతో ప్రజా ప్రతినిధి గ్రామ పంచాయితీ సర్పంచ్‌కి సంబంధం ఉండదని పరిపాలన పరమైన కార్యకలాపాలు అధికారి సిబ్బంది పర్యవేక్షిస్తారని దాని లో సర్పంచ్‌కి ఎటువంటి సంబంధం ఉండదని సర్పంచ్ వనజ తన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీ లో దినసరి పరిపాలన, పరిపాలన కి సంబంధించి అధికారులు సిబ్బంది గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారమే నిధుల మంజూరు, జమలు ఖర్చులు, బిల్లుల చెల్లింపులు,టెండర్‌ల ప్రకటనలు, టెండర్ ల ఆమోదం, పనుల మంజూరు, పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపు లకు సంబంధించిన కార్యకలాపాలు అధికారులు సిబ్బంది నిర్వహిస్తారని వాటికి సంబంధించి బిల్లుల చెల్లింపు ప్రభుత్వ నిబంధనల మేరకు మంజూరు చేయడం జరిగిందని సర్పంచ్ తన వివరణ లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. గ్రామ పంచాయతీలో ఎటువంటి అక్రమాలకు, అవినీతికి పాల్పడలేదని గ్రామ పంచాయితీ లో దినసరి పరిపాలన కార్య కలాపాలు నిర్వహించే వారి నుంచి సరైన సహకారం ఉండక పోవడం రికార్డు అగమ్య గోచరంగా ఉండడం, సక్రమ నిర్వహణ లోపం కారణంగా ఈ పరిస్థితి చోటు చేసుకుందని సర్పంచ్ గా ఎటువంటి అవినీతికి అక్రమానికి పాల్పడలేదని సర్పంచ్ తన వాదనను లిఖిత పూర్వకంగా ఇస్తూనే మౌఖికంగా విచారణ అధికారి కి తన బాధను చెప్పుకున్నట్లు తెలుస్తుంది. విచారణకు హాజరైన అధికారులు, సిబ్బంది,ఫిర్యాదు దారుడు తమ తమ స్టేట్ మెంట్ లను విచారణ అధికారికి లిఖిత పూర్వకంగా సమర్పించినట్లు తెలుస్తుంది. అయితే సింగరాయకొండ గ్రామ పంచాయతీ లో చోటు చేసుకున్న అక్రమాలపై విచారించి జిల్లా అధికారులకు నివేదిక. ఇచ్చిన ఒంగోలు డీఎల్‌పిఓ పద్మ అనారోగ్యం కారణంగా శుక్రవారం జరిగిన విచారణకు హాజరు కాలేదని తెలిసింది. శుక్రవారం విచారణ అనంతరం విచారణ అధికారి అరవ కుమార్ తనని కలిసిన మీడియా ప్రతినిధుల తో విచారణ అధికారి మాట్లాడారు. ఈ సందర్భంగా విచారణ అధికారి మాట్లాడుతూ జనసేన నాయకుడు అయినా బత్తిన రాజేష్ ఇచ్చిన ఫిర్యాదులో విజిలెన్స్ విచారణ కోరిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేపట్టినట్లు వివరించారు. శుక్రవారం విచారణ జరిపి వ్యక్తి గత లిఖిత స్టేట్ మెంట్ లు తీసుకున్నామని కొందరు వివిధ కారణాలతో విచారణ కి రాలేక పోయారని వారి నుంచి కూడా లిఖిత పూర్వక స్టేట్‌మెంట్‌లు తీసుకుని అందరి వివరణలను పరిశీలించి జిల్లా కలెక్టర్‌కి విచారణ నివేదిక సమర్పిస్తానని విచారణ అధికారి అరవ కుమార్ మీడియాకి వివరించారు.

# వైభవంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ సోదరి నిశ్చితార్థ వేడుక





కాటూరి వెంకట నారాయణబాబు, సామంతపూడి నాగేశ్వరరావు, షేక్ రసూల్ మహమ్మద్, జ్యోతి మల్లిఖార్జున, డాక్టర్ ఇమాంసా, మూరబోయిన బాబురావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆవులూరి యలమంద, తానికొండ వెంకట్రావు, తలమల్ల వెంకట్రావు, పోపూరి నరేష్‌బాబు, కాటూరి శ్రీను, యాసీన్, కాలేషా, ముని శ్రీనివాసులు, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి శ్రీను, డాక్టర్ యర్రం వెంకటరెడ్డి, శ్రావణి వెంకటేశ్వర్లు, వెలిశెట్టి వెంకట నారాయణ, యక్కలి శేషగిరిరావు, గూడూరి వినోద్, ఇతర టీడీపీ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందజేశారు.



# డిజిటల్ కంప్యూటర్ క్లాస్ రూం ప్రారంభించిన టీడీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 9)

శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో డిజిటల్, కంప్యూటర్ క్లాస్ రూంను పామూరు మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు ప్రారంభించారు. పామూరు పట్టణంలోని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డిజిటల్ , కంప్యూటర్ క్లాస్ రూంను టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు







ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి క్లాస్ రూమును రిబ్బన్ కట్ చేయడం జరిగింది. అనంతరం అధ్యాపక బృందం యారవ శ్రీనివాసులు ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం కొట్టే వెంకటేశ్వర్లు ఐదో ఎంపీటీసీ నాయభా, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, ముప్పసాని గణేష్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్‌పి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, డాక్టర్ బాలాజీ నాయక్, ఎస్‌సి, ఎస్‌టి, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రకాశం భవనం నుంచి గిరిజన భవనం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రకాశం భవనంలో ఈ ర్యాలీని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పారు.









సత్వరమే పరిష్కరిస్తామని, ఇక్కడ పరిస్కరించలేని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఔషధ శిలిరాన్ని మంత్రి, కలెక్టర్ ప్రారంభించారు. యర్రగొండపాలెం, దోర్నాల, పుల్లలచెరువు మండలాలలోని అర్హులైన 383 మంది చెంచులకు ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలను కూడా వారు ప్రధానం చేశారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులకు డిక్షనరీలు అందించారు. కాగా గిరిజన భవనానికి నాలుగు కూలింగ్ వాకర్ బాబుల్స్‌ను నాయకులు హెచ్ ప్రసాద్ బహూకరించారు. సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాదరావు. జిల్లా

# నూతన దంపతులను ఆశీర్వదించిన మున్సిపల్ ఛైర్మన్ గఫార్






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 9)

మనోజ్‌కార్తీక్, మౌనిక ప్రత్యూష వివాహం శుక్రవారం పవిత్ర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, నూతన దంపతులను వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు సింగంపల్లి రాంప్రసాద్, సంగరాజు సాయి మనోజ్, సాదు చలపతిరావు, చక్కిలం మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇళ్ళ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

వంద రోజులలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించిన ఇళ్లు కచ్చితంగా పూర్తయ్యేలా చూడాలని, ఈ దిశగా క్షేత్ర స్థాయి అధికారులు ప్రతి రోజూ పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి ఈ పేరయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ మర్దన్ అలీ, డిఆర్‌డిఏ పిడి వసుంధర, మెప్మా పిడి రవికుమార్, డ్వామా ఏపిడి వందర్ మాన్, జడ్పీ డిప్యూటీ సిఈఓ హనుమంతరావు, హౌసింగ్ ఈఈలు శ్రీనివాస ప్రసాద్, ధశరధశర్మ, డిఈఈలు, ఏఈఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మౌలిక వసతులు, ఉపాధ్యాయుల సమస్యల పై ఎంఈఓకు వినతి

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 9)



పామూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంతో పాఠశాలలోని మౌలిక వసతులు ఉపాధ్యాయుల కొరత గురించి వివరాలు సేకరించి ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉందని తెలుసుకొని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లి తరగతి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఆయన అన్నారు . స్థానిక ఎంఈఓకు ఉపాధ్యాయుల కొరత వివరించి ముఖ్యంగా గ్రామాల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలను గుర్తించి ఉపాధ్యాయులను అవశ్యకత ఎక్కువగా ఉన్న పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వారిని నియమించేలా ప్రయత్నాలు చేయాలని ఎంఈఓను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐదో ఎంపీటీసీ నాయభ శేషం, మోషే, గుత్తి కొండయ్య, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, సోమిశెట్టి నారాయణ, నాకి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## కత్తివారి వివాహ వేడుకకు పలువురు నేతలు హాజరు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 9)
హనుమంతులపాడు మండలం వాచర్ల గ్రామంలో కత్తి సాల్మన్ పెద్ద కుమారుడు మాణిక్యరావు, మేరీల వివాహ వేడుకలో ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హనుమంతునిపాడు మండల నాయకుడు ఆదినారాయణ రెడ్డి,



వాచర్ల సర్పంచ్ కత్తి మరిబాబు, కత్తి లాజర్, ఏలియాలు ఆశీర్వదించారు. అదేవిధంగా హనుమంతునిపాడు మండలం నలగల్ల గ్రామానికి చెందిన సుందర్, వైయస్సార్ పార్టీ దద్దాల అభిమానులు, యూత్ లీడర్ వేశ పోగు సుందర్, బెన్నీ, ప్రసంగి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు





(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 9)
పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక శేషమహల్ ఆవరణలో టిడిపి నాయకులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ, బొల్ల నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదినోత్సవ కేకును కట్ చేసి పువ్వాడికి తినిపించి గజమాలతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సాంబయ్య, కొండిశెట్టి రమణయ్య, డోలాస్ శేషాద్రి, దేవరపు మాల్యాద్రి, శేషం మోషేష్, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రవణమ్మ, జగదాబి రమణమ్మ, షేక్ నూర్ జాన్, టిడిపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజయ సారథి మందకృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి తరలి రండి

### వెంకటగిరి టౌన్ అధ్యక్షుడు కంటిపల్లి రవి మాదిగ



(షణ్ముఖ వెలుగు, డక్కిలి, ఆగస్టు 9)
శుక్రవారం వెంకటగిరి రూరల్ మండలం చిలకంపాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నియోజవర్గ ఇన్చార్జి పల్లిపాడు రవి మాదిగ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన 30 సంవత్సరాల మాదిగ మాది ఉపకులాల చిరకాల ఆకాంక్షగా సామాజిక న్యాయ సిద్ధాంతం ఎస్సీ వర్గీకరణ విజయం సాధించుకొని ఈనెల 13న ఢిల్లీ గడ్డ నుంచి హైదరాబాద్ గడ్డపై అడుగు పెడుతున్న ఎస్సీ వర్గీకరణ విజయ సారథి అభినయ అంబేద్కర్, మహా జననేత మాణిక్యశ్రీ మందకృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి వెంకటగిరి నియోజకవర్గం ఆరు మండలాల నుంచి ప్రతి గ్రామం నుంచి వందలాదిగా హైదరాబాద్‌కు తరలివచ్చి మాణిక్యశ్రీ మందకృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి టౌన్ అధ్యక్షుడు కంటిపల్లి మనీ మాదిగ, గ్రామ నాయకులు పులి రత్నయ్య, చిగురుపాటి గోపాలు, కొమ్మల రామయ్య, కంటిపుల్లి సోమయ్య, పులి భాస్కరు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, మెడికల్ పరికరాల ఏర్పాటుపై దృష్టి





- అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు సీఎం చర్యలు
- త్వరలో వైద్యారోగ్యశాఖలో ఖాళీ పోస్టుల భర్తీ
- కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు చర్యలు
- రోగుల సహాయం కోసం సెంట్రలైజ్డ్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేస్తాం
- పొదలకూరు, వింజమూరు ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు
- డయాసిస్ సెంటర్ల ఏర్పాటుకు దాతలు ముందుకురావాలి
- రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబసంక్షేమ శాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 9)
ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, మెడికల్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఉదయం నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు బయ్యా రవి, బయ్యా వాసు, మరికొందరు దాతల సహకారంతో ఏర్పాటుచేసిన బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకిని డయాలసిస్ సెంటర్‌ను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం రెండు నెలల్లోనే పేదలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు చర్యలు మొదలుపెట్టిందన్నారు. నెల్లూరు జిల్లా 1200మంది కిడ్నీ వ్యాధితో ప్రజలు బాధపడు తున్నారని, రాష్ట్రంలో సుమారు 11వేల కొత్త కేసులు నమోదయ్యాయన్న మంత్రి, డయాలసిస్ సెంటర్లను విరివిగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో ఆరు డయాలసిస్ యూనిట్లను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాతలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రోజురోజుకు కిడ్నీవ్యాధి గ్రస్తుల సంఖ్య పెరుగుతుందని, దేశంలో 3.40 కోట్ల మంది ఈ వ్యాధితో బాధపడుతుంటే, ప్రతిఏటా 2.30 లక్షల మంది కొత్తగా ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో పాలన గాడి తప్పి ఆర్థికంగా రాష్ట్రం నష్టపోయిందని, అప్పులు ఎక్కువై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదన్నారు. అయినా పేదలకు మరింత మెరుగైన సేవలు అందిం చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టిసారిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం తన తాను చేస్తుందని, స్వచ్ఛంద సంస్థలు, దాతలు కూడా విరివిగా డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. గతంలో విద్య, వైద్యానికి దాతలు ఎనలేని సేవలు అందించారని, అదేతరహాలో ఇప్పుడు కూడా ముందుకు రావాలని మంత్రి కోరారు. దాతలు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే వీటి నిర్వహణను ప్రభుత్వం భరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాలో వింజమూరు, పొదలకూరులో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు శాసనసభ్యులు తన దృష్టికి తీసుకొచ్చారని, ఆ మేరకు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఆరోగ్యశ్రీకి పేరు మార్చి ఎన్‌టిఆర్ వైద్యసేవగా అమలు చేస్తున్నామని, ఆరోగ్యశ్రీని నిర్లక్ష్యం చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తమన్నారు. కేంద్రప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు వైద్యసేవలు అందిస్తుందని మంత్రి గుర్తుచేశారు. ఆయుష్మాన్‌భారత్, ఎన్టీఆర్ వైద్యసేవ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

గత ప్రభుత్వం జీరో వెకెన్సీ చూపించిందని, వాస్తవంగా ఆసుపత్రల్లో చాలా పోస్టులు ఖాళీగా వున్నాయని, సుమారు 3వేల పైగా వెకెన్సీలు వున్నాయని, త్వరలో వైద్యారోగ్యశాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపడ్తామని, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రోగుల సహాయం కోసం సెంట్రలైజ్డ్ హెల్ప్‌డెస్క్, డాష్‌బోర్డును ఏర్పాటు చేసి మెరుగైన వైద్యసేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. తొలుత నెల్లూరు పర్యటనకు విచ్చేసిన మంత్రికి ప్రభుత్వ వైద్యశాలలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యాధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ శిద్దానాయక్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ వసుంధర, డిఎం అండ్‌హెచ్‌వో పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మస్తాన్‌బాషా, పలువురు వైద్యులు, వైద్యసిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి

### సంఘాల నిర్వహణపై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 9)
ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల స్థాపనోద్దేశ్యం, వాటి సేవలు, ప్రతి పంచాయితీలో సంఘం ఏర్పాటులో లక్ష్య సాధన, సంఘాల - లబ్దిదారులు సంఖ్య, ప్రాథమిక మత్య సహకార సంఘాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా సమాధానమిస్తూ దేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఏర్పాటనేది సహకార పరపతి నిర్మాణంలోని మూడు అంచెలలో, స్వల్ప కాలిక సహకార పరపతిలో అత్యల్ప స్థాయి కలగడంతో గ్రామీణ వ్యవసాయం బాగా వృద్ధిచెందడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నదని, జిల్లా, రాష్ట్ర సహకార బ్యాంకులు, నాబార్డ్ సహకారంతో ఋణ సౌకర్యం కల్పనతోపాటు విత్తనాలు, ఎరువులు సరఫరా, పంటల కొనుగోలు మరియు గిడ్డంగి వసతులను రైతు సభ్యులకు ఏర్పాటు చేస్తాయని తెలిపారు. సంఘాల ఆర్థిక పరిపుష్టికి మరో 25 ఆర్థిక కలాపాలు నిర్వహించుటకు కేంద్రం ఉప చట్టాలను రూపొందించినదని తెలిపారు. పి.యం. భారతీయ జన ఆశాది కేంద్ర, పి.యం. కిసాన్ సమృద్ధి కేంద్ర, గాస్ పంపిణీదారులు, పెట్రోల్ , డీజిల్ చిల్లర దుకాణాలు, గ్రామీణ పైప్ నీళ్ళ సరఫరా పథకం మొదలగు వాటి చర్యలు నిర్వహించుటకు, బ్యాంకింగ్, భీమా, ఆధార్, ఆరోగ్య, న్యాయ మొదలగు గ్రామీణ ప్రజానీకానికి సంబందించి సేవలు ప్రారంబించుటకు కూడా ఈ సంఘాలు అనుమతించబడ్డాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1,908 పరపతి సంఘాలు వుండగా, దేశంలో 1,05,439 వున్నాయని తెలిపారు. వక్రమ పంపిణీ అరికట్టుటకు క్రొత్త బహుళార్ధ సంఘాలను కేంద్రం స్థాపించినదని, అందులో ఆంధ్రప్రదేశ్‌లో 912 ఏర్పాటయ్యాయని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్టంలో మొత్తం 1,908 పరపతి సంఘాలు వుండగా, 2,100 మత్య సంఘాలలో 2,60,466 మంది సభ్యులుండగా, ప్రకాశం జిల్లాలో 91 పరపతి సంఘాలు వుండగా, 98 మత్య సంఘాలలో 12,851 మంది సభ్యులున్నారని తెలియపారు. ఈ కార్యక్రమాల అమలుతో దేశంలోని సంఘాల అదనపు ఆర్థిక పరిపుష్టితో పాటు, గ్రామీణ ప్రజానీకం పలు సేవలు పొంది వారి ఆర్థిక స్తోమతు మెరుగుపడునని కేంద్ర మంత్రి తెలిపారు.

## క్విట్ ఇండియా డే స్ఫూర్తితో ఎల్ఐసి పరిరక్షణకు ఉద్యమించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 9)
ఎల్ఐసి ని దెబ్బతీసేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు క్విట్ ఇండియా డే పూర్తితో ఉద్యమించాలని ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా డే సందర్భంగా ఒంగోలులోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే బాలచంద్రం, నెల్లూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటరావు మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం ఏర్పడిన ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎల్ఐసి అత్యంత ముఖ్యమైన బ్రాండ్‌లలో మూడవ స్థానంలో ఉందన్నారు. ప్రజలకు ఆర్థిక భరోసాను, సామాజిక భద్రతను అందించడమే కాకుండా దేశానికి ఉపయోగపడే అనేక ప్రాజెక్టులకు ఆర్థిక సహకారాన్ని ఎల్ఐసి అందిస్తుందన్నారు. అటువంటి ఎల్ఐసి అభివృద్ధికి ప్రభుత్వం నుండి తోడ్పాటుని అందించాల్సింది పోయి, దానిని దెబ్బతీసి అంబానీ ఆదానీలపరం చేసేందుకు మోడీ ప్రయత్నించడం సిగ్గుచేటని అన్నారు. ఇన్సూరెన్స్ ప్రీమియం జీఎస్టీ రద్దు చేయాలని, ఎల్ఐసిలో ఐపీవోను ఉపసంహరించాలని, ఎల్ఐసిలోకి కార్పొరేట్ల ప్రవేశాన్ని నిషేధించాలని, ఎల్ఐసి డబ్బుతో కొన్న ఐడీబీఐ బ్యాంకు ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, నూతన ఇన్సూరెన్స్ బిల్లును ఉపసంహరించాలని, పాలసీదారులకు, ఏజెంట్లకు, ఎల్ఐసి సంస్థకు నష్టం కలిగించే ఐఆర్‌డీఏఐ నూతన ప్రతిపాదనలను ఉపసంహరిం చుకోవాలన్న డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసీఈయూ) నాయకులు సంఘీభావం తెలిపి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు యం వెంకటేశ్వర్లు, సిహెచ్‌వి సుబ్బారెడ్డి, నాయకులు ఆర్ శ్రీనివాసరావు, కె వెంకటేశ్వర్లు, బివి రమణయ్య, కె రమణారెడ్డి, డి మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మైపాడు ఘాట్‌కి పూర్వ వైభవం తీసుకొస్తా

### రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

### కిసాన్ నగర్‌లోని సాయినాథునికి ప్రత్యేక పూజలు

### మైపాడు గేటు సెంటర్‌లో ఆంజనేయ స్వామి దర్శనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 9)
నెల్లూరు మైపాడు గేటు కిసాన్ నగర్‌లో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నూతన విగ్రహ ప్రతిష్ఠా మహా కుంబాభిషేకాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. మహాకుంభాభిషేకాల ఉత్సవాల్లో మంత్రి పాల్గొని... సాయినాథుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మైపాడు గేటు సమీపంలో వెలసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక మైపాడు తెప్పోత్సవం ఘాట్‌ని ఆయన సందర్శించారు. స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఘాట్ కి పూర్వవ వైభవం తీసుకుకొస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి తోపాటు...డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ నగరాధ్యక్షుడు మామిడాల మధు, స్థానిక టీడీపీ నేతలు కోవి రమణయ్య, నారాయణరెడ్డి, వెంకారెడ్డి, మాధవరెడ్డి, తదితరులు ఉన్నారు.

# రూ.36 లక్షల విలువచేసే మద్యం బాటిళ్లను ధ్వంసం

## 27,568 వివిధ రకాల పరిమాణంలో ఉన్న మద్యం బాటిళ్లను రోడ్ రోలర్ సహాయంతో ధ్వంసం చేసిన పోలీసులు

## జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 9)**

ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా చేయడం గానీ, అమ్మడం గాని ఏపీ ఎక్సైజ్ చట్టం ప్రకారం నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా శిక్షకు గురవుతారని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు 2024 సమయంలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన మద్యం బాటిళ్లను, అనుమతి లేకుండా బెల్టు షాపుల ద్వారా అమ్ముతుండగా పట్టుబడిన మద్యం బాటిళ్లను మరియు నాటుసారా ను జిల్లా పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ మెంట్ బ్యూరో అధికారులు స్థానిక బాలాజీ కాలనీ పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో శుక్రవారం నాడు ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లా మీదుగా అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పలు సందర్భాల్లో పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ అమ్ముతున్న వారిపై 300 కేసులు రిజిస్టర్ చేసి, సీజ్ చేసిన మద్యం బాటిళ్లను కూడా దాదాపు 27,568 అన్ని క్వాంటిటీల (5,017.12 లీటర్లు) బాటిళ్లను రోడ్లు రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేయడం జరిగిందని, వీటి విలువ దాదాపు 36 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. అధిక సంపాదనకు ఆశపడి అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం బాటిళ్లను సరఫరా చేసి వాటిని అమ్మడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే శిక్షార్హులు కాక తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు చేయరాదని, అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో అక్రమ ధనార్జన కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ చాలామంది ముఖ్యంగా యువకులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఇటువంటి వాటికి దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన సూచించారు. పదేపదే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పీ.డీ యాక్టులు కూడా నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ అభినందిస్తూ, దాడులను మరింతగా ముమ్మరం చేసి పూర్తిస్థాయిలో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తిరుపతి జిల్లా మీదుగా రాష్ట్రం లోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

తిరుపతి జిల్లాకు అంతర్ రాష్ట్రాలు అయినా తమిళనాడు, కర్ణాటక సరిహద్దు ఉండడంతో అక్రమంగా రవాణా చేసి డబ్బులు సంపాదించుకోవాలి అనుకునే వారు తిరుపతి జిల్లా మీదుగా సరఫరా చేస్తూ రాష్ట్రంలో అక్రమ మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారని కావున తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లాలోకి వచ్చే దారులు అన్నింటిలోనూ ఎంట్రీ పాయింట్ల వద్ద నిఘాను ముమ్మరం చేస్తూ, దాడులు నిర్వహించి పూర్తిస్థాయిలో ఈ స్మగ్లింగ్ను అరికట్టడానికి మరింతగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, రాజేంద్ర సెబ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, తిరుపతి సీఐలు, ఎస్ఐలు, పోలీస్, సెబ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కనిగిరి న్యాయమూర్తి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 9)**

కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె భరత్ చంద్ర, కనిగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందు తున్న మౌలిక వస తులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, వంటశాలలను, పరిసరాల పరిశుభ్రతను, స్నానాల గదులను పరిశీలించారు. అనంతరం రోజువారి మెనూ ను పరిశీలించి శుక్రవారం మెనూ ప్రకారం తయారు చేసిన అల్పాహారంను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యాలయంలో రికార్డులను పరిశీలించారు. బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే అయన దృష్టికి తీసుకురావాలని వెంటనే ఉన్నత అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా కనిగిరి కోర్టులోని మండల న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని బాలికలకు తెలిపారు.





# అత్యంత వైభవంగా వినాయక చవితి మహోత్సవ వేడుకలు

## లంబోదర సెంటర్ గా నామకరణ

## సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు ఉత్సవాలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 9)**

నెల్లూరు నగరంలోని బెజవాడ గోపాల్ రెడ్డి సర్కిల్ వద్ద ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను మహానగరాలకు దీటుగా ఈ ఏడాది నిర్వహిస్తున్నట్లు లంబోదర్ వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు,తెలుగుదేశం పార్టీ నేత నూకరాజు మదన్ కుమార్ రెడ్డి తెలిపారు. నెల్లూరు నగరంలోని బెజవాడ గోపాల్ రెడ్డి సర్కిల్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్ కు లంబోదర సెంటర్గా నామకరణ చేసినట్టు ప్రకటించారు.మినీ బైపాస్కు అనుసంధానంగా ఉండే అన్ని ప్రాంతాల పెద్దలను కలుపుకొని సెప్టెంబర్ 7 నుంచి 11వ తేదీ వరకు వినాయక చవితి ఉత్సవాలు ఉంటాయని, ఈ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ కలుపుకొని వారందరి సహాయ సహకారాలు తీసుకుంటామని వివరించారు. ఏడో తేదీ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని, 8 వ తేదీ పాట కచ్చేరి , లడ్డు వేలం పాట,9 వ తేదీ పూలంగి సేవ,10 వ తేదీ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చివరి రోజు హైదరాబాద్ వారి డీజే, కోలాటం, నవరంజి మేళం, విజయవాడ తిన్మార్, తప్పిట గుళ్ళు, జెండా గారడి, కీలు గుర్రాలు తదితర వాటితో అట్టహాసంగా స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఉత్సవ కమిటీ సభ్యుడు గుండాల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని యువతలో జాతీయ స్ఫూర్తిని రహించేందుకు 1892లో లోకమాన్య తిలక్ గణేష్ ఉత్సవాలను సామూహికంగా మొట్టమొదట దేశంలో నిర్వహించా రన్నారు. అప్పటి నుంచి నేటి వరకు గణేష్ ఉత్సవాలను దేశవ్యా ప్తంగా ప్రజలందరూ సామూహికంగా ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నెల్లూరు నగరంలో సీమ సెంటర్ కాపు వీధి తదితర సెంటర్లకు దీటుగా ఈసారి లంబోదర సెంటర్లో గణేష్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టామ న్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు గణేష్ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, బత్తిన సాయి కుమార్ రెడ్డి, కాకు మురళి రెడ్డి, ప్రసాద్ యాదవ్ సీఎంఆర్ బిల్డింగ్ అధినేత గట్టు అన్వేష్, అన్ లిమిటెడ్ బిల్డింగ్ అధినేత మాలకొండ రెడ్డి, బిల్డర్స్ శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రావణ్, అశోక్రెడ్డి, నరసారెడ్డి, నరహరి, కిరణ్, భాస్కర్రెడ్డి, సుధాకర్రెడ్డి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడి వెంకటేశ్వర్లుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ ఆకుపాటి మిత్రబృందం



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 9)**

పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు, క్రమశిక్షణకు మారుపేరైన పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక శేషమహల్ ఆవరణలో టిడిపి యువ నాయకులు, పట్టణ రెండో ఎంపీటీసీ, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదినోత్సవ కేకును కట్ చేసి పువ్వాడికి తినిపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి మరియు ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

# అమరలింగేశ్వర స్వామి, చాముండేశ్వరి దేవి సన్నిధిలో బైరెడ్డి, దారపనేని





**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 9)**

అమరావతిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరలింగేశ్వర స్వామి, బాల చాముండేశ్వరి దేవిని శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దర్శించుకున్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండి రైతుల కుటుంబాలలో ఆనందాలు వెల్లి విరియాలని వారిరువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి గోపి దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డిలకు స్వామివారి పట్టు వస్త్రం, స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలు అందజేశారు.

# రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ను కలిసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 9)**

నెల్లూరులోని ఆర్ అండ్ అతిథి గృహంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ను శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. కోరిన వెంటనే పొదలకూరు సి.హెచ్.సీలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన మంత్రి సత్యకుమార్కు సోమిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వెంకటాచలం, పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో జనరేటర్లు, వాషింగ్ మిషన్లు, కంప్యూటర్లతో పాటు మార్చురీలో ఫ్రీజర్లు అందుబాటులోకి తేవాలని వినతి పత్రంలో కోరారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటుతో పాటు అదనపు భవనాల నిర్మాణాల ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. అల్లీపురంలోని జిల్లా పరిషత్ హైస్కూలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా 3.50 ఎకరాల భూమిని ఇచ్చిన విషయంతో పాటు పి.హెచ్,సీకి రాజగోపాల్ రెడ్డి పేరు పెట్టే విషయంపై సోమిరెడ్డి చర్చించారు. తన స్వగ్రామం అల్లీపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు వసతులు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ముత్తుకూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లకు(మేల్) 100 శాతం గ్రాస్ శాలరీ అమలు విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంత్రిని కోరారు.

## బాలినేనిని కలిసిన దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 9)

మాజీ మంత్రి, ఒంగోలు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి బాలినేని శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు గోబ్బిల్ల శ్రీను, దాసరి మురళి, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్‌లు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 9)

ఒంగోలులోని దామచర్ల నివాసంలో శుక్రవారం ఇద్దరు వైసిపి కార్పొరేటర్లు టిడిపిలోకి చేరారు. 50వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాద్‌రావు, 17వ డివిజన్ కార్పొరేటర్ వెంకట నాగ శేషయ్య ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కండువా కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మండవ మురళీకృష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, సింగరాజు రాంబాబు, ఎద్దు శశికాంత్ భూషణ్, తదితరులు ఉన్నారు.

## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 9)

నీట్, యుజి పరీక్షను తిరిగి నిర్వహించాలని కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల, నేతాజీ జూనియర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రకాశం జిల్లా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పీవీ శేషయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## కరేడు గిరిజన పాఠశాలలో ప్రపంచ ఆదివాస దినోత్సవం వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 9)

మండల పరిధిలోని కరేడు గిరిజన బాలుర బాలికల పాఠశాలలో శుక్రవారం ఆదివాస దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు గిరిజన వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మండల తహసిల్దారు వి లావణ్య మాట్లాడుతూ భారతీయులంతా ఒకటేనని కులమత బేధాలు లేకుండా అందరూ ఐక్యత కలిగి ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.లావణ్య , ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు , విద్యార్థి, విద్యార్థినులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తు తీసుకోవడం కాదు... అక్కడికక్కడే పరిష్కరిస్తాం



### ప్రజల కోసమే... ప్రజా సమస్యల పరిష్కార వేదిక
### టిడ్కో ఇళ్లపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి
### నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం సీరియస్
### ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదు
### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వార్నింగ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 9)

ప్రజల కోసమే...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకు వచ్చారని...ఈ వేదికలో అప్లికేషన్లో తీసుకోవడం కాదని...వాటికి స్పాట్‌లోనే పరిష్కారం చూపుతున్నామని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలువురు బాధితులు సార్... మా సమస్యను పరిష్కరించాలంటూ నారాయణకు మొర పెట్టుకున్నారు. వెంటనే స్పందించిన నారాయణ...కొన్ని అర్జీలను స్పాట్‌లోనే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మరి కొన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి...విచారించి పరిష్కరించాలని సంబంధిత అధికారుల్ని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారు 50 మంది వరకు అర్జీలు ప్రజలు అందచేశా రన్నారు. వాటిలోనే కొన్నింటిని స్పాట్‌లోనే పరిష్కరించడం జరిగిం దన్నారు. మరి కొన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి...త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించామని తెలిపారు. కొన్నింటిని కేబినెట్ స్థాయిలో పరిష్కరిం చాలని.. .వాటన్నింటిని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ రోజు కొన్ని రెవెన్యూ సమస్యలు, అదే విధంగా టౌన్ ప్లానింగ్ శాఖలో మరి కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. టౌన్ ప్లానింగ్ లో కమిషనర్ సూర్యతేజ స్పాట్‌లోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. అదే విధంగా పోలీసు డిపార్ట్ మెంట్ కి సంబంధించి ఒక కేసు వచ్చిందని...దానిని కూడా ఎస్పీ బాధితులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారన్నారు. ఏదో అర్జీ తీసుకున్నామా... అయిపోయిందనే విధంగా కాకుండా... బాధితులు అందించే ప్రతీ అర్జీని పరిష్కరించేందుకే...సీఎం ప్రజా సమస్యల పరిష్కార వేదికను తీసుకువచ్చారన్నారు. ఉదాహరణకి బుచ్చిరెడ్డిపాళెంలో ప్రభుత్వ పార్కు స్థలంలో ఓ వ్యక్తి ఇటుక బట్టీలు పెట్టుకొని ఉన్నారన్నారు. వెంటనే సంబంధిత అధికారుల్ని ఆదేశించి...అక్కడ పరిస్థితి పరిశీలించి వివరాలు సేకరించాలని చెప్పడం జరిగిందన్నారు. ఆ బిల్డింగ్ పూర్తయిపోగానే...ఆ స్థలంలో పార్కుని నిర్మించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు తీసుకోవడం కాదని... వాటిని పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నారాయణ స్పష్టం చేశారు. ఈ సిస్టమ్‌ని కంటీన్యూ చేస్తామని చెప్పారు. అలాగే టిడ్కో ఇళ్లపై ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. వాటన్నింటిని విజిట్ చేయమని మంత్రులందరికి సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రజల సొమ్ముని దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేదని లేదని తనదైన శైలిలో హెచ్చరించారు. ఈ క్రమంలోనే తణుకులో టీడీఆర్ బాండ్లలో సుమారు రూ. 700 వందల కోట్లు దుర్వి యోగానికి పాల్పడ్డారని. ఇప్పటికే దానిపై విచారణ జరుగుతోందని, ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చిందని, దానిని కూడా సీఎంకి పంపించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ప్రజా పాలన కనిపించని పాలన చేసింది. వీటన్నింటిని పూర్తి స్థాయిలో విచారించి న్యాయపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# 2047 నాటికి పేదరికం లేని ప్రకాశం జిల్లా కోసం ప్రణాళికలు

### జిల్లా కలెక్టర్ కలెక్టర్ తమీమ్ అన్సారియా






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 9)


2047వ సంవత్సరానికి అన్ని రంగాల్లోనూ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఈ అభివృద్ధిలో మహిళలు కూడా భాగస్వాములు కావటం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగా బ్యాంకు రుణాలు ఇచ్చి స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలు, బ్యాంకుల అధికారులతో కలెక్టర్ శుక్రవారం ప్రకాశం భవనములో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో 9500 మంది ఎస్.హెచ్.జీ. మహిళలతో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.133 కోట్ల పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించేలా చేయాలన్నది లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రతి మహిళ లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ దిశగా వారికి లక్ష్యం మేరకు రుణాలు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. పేదరికం లేని ప్రకాశం జిల్లా ఆవిష్కృతం కావటానికి బ్యాంకర్లు కూడా తమ వంతు పాత్ర పోషించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. శాఖాపరమైన, ఆర్థికపరమైన సమస్యలు ఏమైనా ఉంటే డీ.ఆర్.డి.ఏ. , మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఎల్.డీ.ఎం.లతో సమన్వయం చేసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, ఎల్.డి. ఎం.రమేష్, నాబార్డ్ డి.డి.ఎం. రవికుమార్, ఏ.పీ.ఎం. ఐ.పి.పి.డి. పి.వి రమణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీ రాణి, పి.డి.సి.సి.బ్యాంకు చీఫ్ మేనేజర్ జి.శ్రీనివాస్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, కంట్రోలర్లు, ఇతర అధికారులు, డీఆర్డిఏలోని డి.పి.ఎం.లు, ఏ.పి.ఎం.లు పాల్గొన్నారు.


# ఆడ పిల్ల ఇంటికి దీపం లాంటిది

### ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 9)

స్థానిక పామూరు పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని ఉపాధ్యాయుల సమక్షంలో మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జ్యోతిని వెలిగించి ఘనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఆడ పిల్ల ఒక ఇంటికి దీపం లాంటిదని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బోల్ల నరసింహారావు, రెండవ ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్, ఎంపీటీసీ నాయిబా, బీజేపీ నాయకులు కొండిశెట్టి రమణయ్య, వార్డు మెంబర్ ఉప్పలపాటి హరిబాబు, పిడుగు శ్రీనివాసులు, అదుసుమల్లి ప్రభాకర్, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కస్తూర్బా గాంధీ విశ్వవిద్యాలయం అధ్యాపక బృందం పాల్గొన్నారు.





## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి 120 లేఖలతో క్షీరాభిషేకం

### ప్రభుత్వం స్పందించి సిబి సిఐడి విచారణ జరిపించాలి
### దళిత సంఘాల డిమాండ్
### జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, ఆగస్టు 9)

విజయవాడలోని సామాజిక మహా న్యాయశిల్పం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహంపై దాడికి నిరసనగా నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్ లోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత, గిరిజన సంఘాల నాయకులు పాలాభిషేకంను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు విఆర్ సీ సెంటర్ లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 120 లీటర్ల పాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య, జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు బద్దెపూడి రవీంద్ర, న్యాయవాది కుడుముల రవికుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాజీ సభ్యులు అలగర ప్రభాకర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు తాళ్లూరు సురేష్ బాబు, మన ఎమ్మార్పీఎస్ పల్లాల శ్రీనివాసులు తదితరుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం 120 లీటర్ల పాలతో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రతి ఒక వర్గానికి ఆరాధ్య దైవమైన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డిలో కొందరు దుండగులు ధ్వంసం చేయడం సభ్య సమాజానికి సిగ్గుచేటని ఈ దుశ్చర్యను తమ అందరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు తదితరులు ఈ దుర్మార్గపు చర్యపై వెంటనే సిబిసిఐడి విచారణ జరిపించి కారకులైన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజన, బహుజనులు ఏకమై తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని చేయడం జరుగుతుంది అని రాష్ట్ర దళిత, గిరిజన, బహుజన నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల అధ్యక్షులు బెల్లంకొండ వెంకయ్య, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజేష్ కుమార్, జిల్లా వైసీపీ యూత్ నాయకులు ఎం బాబు, జిల్లా మాల మహానాడు యూత్ నాయకులు బల్లి శరత్ కుమార్ పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల కోసం మేము చాలా చేశాం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 9)

- మీరేం చేశారో చెప్పగలరా
- కాకాణికి తెలిసింది ఒక్కటే దోచుకోవడం
- అడ్డంగా దొరికిపోతే బూతులు తిట్టడం
- సోమిరెడ్డికి మేత అని ప్రచారం చేయడానికి సిగ్గుందా
- భూ అక్రమాలకు సర్వేపల్లి నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చాడు
- పొదలకూరులోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఆ శాఖలకు మంత్రులుగా ప్రాతినిధ్యం వహించి నిర్వీర్యం చేశారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 2014-19 మధ్యకాలంలో ఉద్యాన శాఖ పరిధిలో అమలు చేసే వివిధ స్కీముల ద్వారా జిల్లాలో రూ.371 కోట్లు ఖర్చుపెట్టామన్నారు. అదే 2019-24 మధ్య కాలంలో కేవలం రూ.119 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. అందులోనూ రూ.1.87 కోట్లను ఆ ప్రభుత్వం బకాయి పెట్టగా మా ప్రభుత్వం వచ్చాక మంత్రి అచ్చెన్నాయుడు రైతులకు రూ.1.57 కోట్లు విడుదల చేశారన్నారు. జిల్లాలో మళ్లీ ఇప్పుడు రూ.10 కోట్లు ఉద్యాన రైతుల కోసం ఖర్చుపెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. వైసీపీ పాలనలో తోడేరు రెడ్డి మంత్రిగా వెలగబెట్టి ఉద్యాన రైతుల కోసం మేము ఖర్చుపెట్టిన దాంట్లో మూడో వంతు కూడా ఖర్చుపెట్టలేకపోయారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి తీసుకుంటే 2014-15, 2018-19 మధ్యకాలంలో 36.74 కోట్లు ఖర్చు పెడితే, వైసీపీ హయాంలో రూ.18.73 కోట్లు ఖర్చు చేశారు. సామాజిక సాగునీటి గుంతలకు మా ప్రభుత్వ హయాంలో రూ.70 వేలు నుంచి రూ.20 లక్షల వరకు ఉచితంగా ఇచ్చాం..రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. మంత్రిగా కాకాణి ఏనాడైనా ఇలా పథకాలు అమలు చేశారా.. కనీసం వాటి గురించి తెలుసా. ఎప్పుడైనా ఒక్క సమీక్ష పెట్టి ఏడ్చారా? ఎంతసేపటికి కలెక్షన్లు లెకపెట్టుకోవడం..టోలు గేట్లలో దండుకోవడంతో సరిపెట్టు కున్నాడు.. పదవుల కోసం కాకాలు పట్టడమే పనిగా పెట్టుకున్నాడు. మా ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ఏమి చేశామో అధికారిక లెక్కలతో చెబుతున్నాం..మీ హయాంలో ఏమి పొడిచారో చెప్పే దమ్ముందా? గత ఏడాది మిచాంగ్ తుఫాన్ సంభవించి నిమ్మతోటల రైతులు భారీగా నష్టపోతే పరిహారాన్ని వైసీపీ వారికే పరిమితం చేశారు. రైతులను ఆదుకునే నష్టపరిహారం పంపిణీలోనూ రాజకీయాలు చేయడం వారికే చెల్లింది. కనీసం మానవత్వం లేకుండా వ్యవహరించారు. మినీ ట్రాక్టర్, పవర్ టిల్లర్, తైవాన్ స్ప్రేయర్లు తదితర పరికరాలను 50 శాతం సబ్సిడీపై మా ప్రభుత్వ హయాంలో అందిస్తే వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా మూసేశారు. మా హయాంలో ఐదు ఎకరాల లోపు రైతులకు 90 శాతం సబ్సిడీతో సూక్ష్మసేద్య పరికరాలు అందజేశామన్నారు. వైసీపీ పాలనలో రైతులకు ఏ వ్యవసాయ పరికరం అందకుండా చేశారు. ఏ రోజైనా రైతుల కోసం మంత్రిగా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి గడప తొక్కాడా. కనీసం ఆ ధైర్యం ఉండి ఏడ్చిందా? ప్రజలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే ధైర్యం నాకుంది. నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలోనూ జిల్లాకు కృష్ణా జలాల తరలింపు గురించి మాట్లాడాను. సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరాను. గతంలో నెల్లూరు ప్రాంతంలో గిరిజనుల కోసం ఐటీడీఏ సాధించిన విషయాన్ని గుర్తుచేశాను. ప్రజల కోసం మేము చేసినవి చెప్పేందుకు అనేకం ఉన్నాయి. కాకాణికి చెప్పుకోవడానికి ఉన్నది ఒక్కటే సవిటి కాలువల మీద విగ్రహాలు నిర్మించడం, చిట్టేపల్లిలో క్వార్ట్జ్ తవ్వకాలకు నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణపై మాట్లాడటానికి కాకాణికి సిగ్గుందా అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్నీ అనుమతులు ఇచ్చేశారు. మైనింగ్ శాఖ కూడా ఎన్వోసీ ఇచ్చేశాక ఇప్పుడు పర్యావరణ అనుమతుల కోసం పబ్లిక్ హియరింగ్ నిర్వహించారు. సోమిరెడ్డికి మేత అని వాట్సాప్ గ్రూపుల్లో పెట్టుకోవడానికి కొంచెం అంటే కొంచెం కూడా సిగ్గులేకుండా పోయింది. వరదాపురం మైన్ లో మైనింగ్ లీజు, పర్మిట్లు లేకుండానే కాకాణికి 68 ఎకరాలు మేత మొగళ్లూరులో 50 ఎకరాలు మేత, పులికల్లులో మేత, ముదిగేడులో మేత, మరుపూరులో మేత ఒక గ్రావెల్, ఒక మట్టి, ఒక ఇసుక, ఒక క్వార్ట్జ్ అనే తేడా లేకుండా సర్వం దోచేసి ఇప్పుడు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు. విరువూరులో ఒకరు సొంత అవసరాల కోసం రెండు ట్రాక్టర్లు ఇసుక తోలుకెళు తుంటే పోలీసులు పట్టుకున్నారు. మా ప్రభుత్వంలో పోలీసులకు స్వేచ్ఛ ఉంది. మీ ప్రభుత్వ హయాంలో బరితెగించి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు భారీ ఎత్తున ఇసుకను తరలించిచినా పట్టించుకున్న అధికారి లేదు. అధికారంలో ఉండగానే మాకు ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాకాణి గిఫ్ట్‌గా పంపాడు..ఎన్నికల్లో వైసీపీని జిల్లాలో జీరో చేశాడు. సర్వేపల్లి, అక్కంపేట, రామదాసుకండ్రిగ, కొమ్మలపూడి...ఇలా చెప్పుకుంటే పోతే ప్రతి గ్రామంలోనూ భూఅక్రమాలే. అక్రమ మైనింగ్ దందాతో చెరువులు, రిజర్వాయర్లు రూపుకోల్పోయాయి. తిప్పలు, కొండలు లేచిపోయాయి. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే మా నాయకులు తాట తీస్తారని కాకాణి గుర్తుంచుకోవాలని టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సోమిరెడ్డి హెచ్చరించారు.

## పోలవరం వ్యయ అంచనా రూ.55.548 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించాలి

### రాష్ట్రం చేసిన ఖర్చును కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించాలి

### పోలవరం జాతీయ ప్రాజెక్ట్ పై తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి ప్రైవేట్ బిల్లు

(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఆగస్టు 9)

పోలవరం నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఎండగడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఏపీ రీఆర్గనైజేషన్ అమెండ్‌మెంట్ బిల్లు 2023ను ప్రైవేటు మెంబర్ బిల్లుగా ప్రవేశ పెట్టారు. ఇవాళ వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రైవేట్ బిల్లుని పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని, ఇది ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాధారంగా పరిగణించబడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం ప్రాజెక్ట్‌ను నిర్మాణం కోసం పర్యావరణ, అటవీ, పునరావాసం సహా అవసరమైన అన్ని అనుమతులను పొందడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని చట్టంలో పొందుపరచబడి ఉందని ఆయన అన్నారు. 2010-11 ధరల ప్రకారం పోలవరం డ్యామ్ నిర్మాణం అంచనా వ్యయం రూ.16,010.45 కోట్లు కాగా నిర్మాణ సమయం, ఖర్చుపెరగడం వలన నిర్మాణ వ్యయం అనేక రెట్లు పెరిగిందని తెలియజేసారు. భూసేకరణ, పునరావాస చట్టం, 2013 ప్రకారం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు కింద పెరిగిన పరిహారం ఇవ్వాల్సి రావడం తోపాటుగా ద్రవ్యోల్బణం, అధిక వ్యయం కారణంగా 2011-12 దరల ప్రకారం 2024లో ప్రాజెక్ట్‌ను నిర్మాణం చేయడం కష్టమని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ 2017-18 లో 2018 దరల ప్రకారం సిఫార్సు చేసిన పోలవరం నీటిపారుదల ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం డ్యామ్ పూర్తి చేయడానికి అవసరమైన నిబంధనలతో 2వ సవరించిన వ్యయ అంచనా ని రూ. 57,297.42 కోట్లతో సమర్పించబడిందని తెలిపారు. ఈ సవరించిన 2వ వ్యయ అంచనా రూ.55,548.87 కోట్లతో జాతీయ జల సంఘం యొక్క టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 2019లో ఆమోదించిందని దాని ప్రకారం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. పోలవరం ప్రాజెక్ట్ నీటిపారుదలలో అంతర్భాగమైనందున కేంద్ర ప్రభుత్వం నుండి నీటి సరఫరా భాగానికి నిధులు మంజూరు కోసం కోరడం జరిగిందన్నారు. ఈ అంశాలు ఆమోదం కోసం క్యాబినెట్ ముందు ఇప్పటివరకు ఉంచబడలేదని తెలియజేయస్తూ పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2024 చట్టాన్ని సవరించాలని ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టామని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు.

## కాంద్ర రాఘమ్మకు ఎమ్మెల్యే కృష్ణారెడ్డి నివాళి





(షణ్ముఖ వెలుగు, కావలి, ఆగస్టు 9)

బోగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాంద్ర రఘురామ నాయుడు తల్లి కాంద్ర రాఘమ్మ శుక్రవారం మృతి చెందారు.. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నాగులవరంలోని వారి నివాసానికి విచ్చేసి ఆమె మృతదేహాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చేనేత రంగం రక్షణకు పార్లమెంటులో ప్రైవేటు బిల్లుకు సిద్ధం









(షణ్ముఖ వెలుగు, చీరాల, ఆగస్టు 9)

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ (ఎన్ఎఫ్‌హెచ్‌హెచ్) ఆధ్వర్యంలో చేనేత - చేతివృత్తులపై ఆగస్టు 8వ తేదీన కాన్స్టిట్యూషనల్ క్లబ్, న్యూఢిల్లీలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పార్లమెంటు సభ్యులు, 10 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ చేనేతరంగం రక్షణ కోసం వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెడతామని, అంతేగాక చేనేత పరిశ్రమ, చేతివృత్తులు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నలు లేవనెత్తి వాటి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుంచి మల్లు రవి, ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బస్తిపాటి నాగరాజు, ఆర్. కృష్ణయ్య (రాజ్యసభ సభ్యులు), పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి జగన్నాథ సర్కార్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ అమర్ పట్నాయక్, ఒరిస్సా పాల్గొన్నారు. ఎన్ఎఫ్‌హెచ్‌హెచ్ కన్వీనర్ మాచర్ల మోహన్ రావు మాట్లాడుతూ గడిచిన దశాబ్ద కాలంలో చేనేత - చేతివృత్తులకు సంబంధించి కేంద్రంలో బడ్జెట్ ను తగ్గిస్తూ వచ్చారని, తద్వారా చేనేత కార్మికులు రోజువారి పని కోల్పోవడం, సంక్షేమ పథకాలు అందకపోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రంగాలపై ఆధారపడిన వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమను చూపించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో 10 రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, నాగాలాండ్, అస్సాం, హిమాచల్ ప్రదేశ్, బీహార్, న్యూఢిల్లీ (భరత్ నగర్ సుందరీ నగర్) రాష్ట్రాలు) నుండి 50 మంది చేనేత - చేతివృత్తులకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొని తమ తమ రాష్ట్రాలలోని వాస్తవ పరిస్థితులను పార్లమెంటు సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. భారత ప్రభుత్వం చేనేత చేతివృత్తులపై బడ్జెట్‌ను తగ్గించడం సరికాదని, దీనిపై ప్రధానమంత్రికి విన్నవించుకు నేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పార్లమెంట్ సభ్యులు తెలిపారు. చేనేత రక్షణ కోసం ఎన్ఎఫ్‌హెచ్‌హెచ్ ప్రైవేటు బిల్లు ప్రతిపాదిస్తే పార్లమెంటులో ప్రవేశపెడతామని పార్లమెంట్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవన వీర నాగేశ్వరరావు, తడక యాదగిరి, గుంటూరు మల్లికార్జునరావు, ఉమేష్ బాబు, తేజ క్రాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దర్శి రాముకు కృతజ్ఞతలు తెలిపిన పామూరు మానవతా శాఖ



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 9)

దర్శి రాము కుమార్తె మానస, రుషిల వివాహం సందర్భంగా పామూరు మానవత సంస్థ కు సేవా కార్యక్రమాలకి రూ.10 వేలు విరాళం అందించారు. వివాహం సందర్భంగా ఇటువంటి ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని దర్శి రాము చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. వారి బావ అయిన కనిగిరి మానవత సంస్థ చైర్మన్ సోమిసెట్టి శ్రీనివాస్ ద్వారా నగదు అందించారు. రాము ఒక మంచి సంప్రదాయాన్ని అనుసరించి పామూరు మానవత సంస్థకు మార్గదర్శకులు అయ్యారు. వారికి వారి కుటుంబానికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోమిశెట్టి శ్రీనివాసులుకి పామూరు మానవత సంస్థ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మోడల్ స్కూల్‌ను మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

### ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 9)

మోడల్ స్కూల్‌ను మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి గార్లపేట రోడ్డులో ఉన్న మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి స్కూల్, హాస్టల్‌లో సమస్యలు, వసతుల గురించి ఆరా తీశారు. హాస్టల్‌లో నాణ్యమైన భోజనం అందించి, నీటి సౌకర్యం కల్పించడమే గాక పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు అధికారులతో చర్చించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పువ్వాడి వెంకటేశ్వర్లుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇనిమెర్ల మాజీ సర్పంచ్ దుద్దిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 9)

మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు, క్రమశిక్షణకు మారుపేరైన పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక శేషమహల్ ఆవరణలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలపర్తి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, తాటిపర్తి మాల్యాద్రి రెడ్డి, బండి రమేష్, ప్రసాద్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 9)

నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపు మేరకు కనిగిరిలోని అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. మన ప్రభుత్వ హయాంలో విజయవాడ నడిబొడ్డున డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక మహా శిల్పాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన విషయం మీకు విదితమే. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కూటమి ప్రభుత్వం ఈ నెల9వ తేదీన రాత్రి అంబేద్కర్ విగ్రహ శిలా ఫలకాన్ని సుత్తులతో, ఇతర పరికరాలతో దాడి చేశారన్నారు. కావున, ఇది రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా భావిస్తూ కనిగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ శ్రేణులు పాలభిషేకం చేసి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జడ్పీటిసి మడతల కస్తూరిరెడ్డి, సీనియర్ నాయకులు సూరసాని మోహన్‌రెడ్డి, పిసిపల్లి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకట రత్నం,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, కౌన్సిల్లర్లు, నక్క రామకృష్ణ, దేవరాజు, మందాడి కృష్ణారెడ్డి, నాగేశ్వరావు, మహిళా నాయకులు నాగూర్ బి, నాగమణి, షకీలా, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# చిల్డ్రన్స్ పార్క్ రోడ్‌లో వాహన చోదకుల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలి





ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ఆట మైదానం నందు
అక్రమ రబ్బిష్, చెత్త తోలకం నిలుపుదల చేయాలి
50 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభుత్వ నృత్య, సంగీత కళాశాలకు
సొంత భవనం ఏర్పరచాలి
నీట్ పరీక్షల మార్కులు వాల్యుయేషన్ నందు విద్యార్థినికి న్యాయం చేయండి
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మంత్రి నారాయణకు
జనసేనన నేత కిషోర్ గునుకుల వినతి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 9)**

శుక్రవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ జనసేన నాయకులు కిషోర్ గునుకుల రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ చిల్డ్రన్స్ పార్క్ సందు నందు అనేక దేవాలయాలు ఉన్నందువలన గృహిణులు, మహిళలు అటు ఇటు తిరుగుతూ ఉంటారు అక్కడ వేగ పరిమితిని నియంత్రించే సూచికలు, స్పీడ్ బ్రేకర్లు లేనందున తరచూ ఆక్సిడెంటు లు జరుగుతూ అనేకమంది ప్రాణాలు బలి అవుతున్నాయి. రెండు రోజుల క్రితం కూడా ఒక నడివయసుకురాలైనా మహిళ వాహన చోదకుల వేగానికి బలి అయింది కావున వెంటనే చర్యలు తీసుకొని స్పీడ్ బ్రేకర్లు గాని వేగ పరిమితికి సంబంధించిన సూచికలు గాని పెట్టవలసిన అవసరం ఉందన్నారు. పిల్లల మానస వికాసానికి ఆటలు ఎంతో తోడ్పడతాయి. ప్రభుత్వం మోడల్ స్కూల్ నందు గల ఆట మైదానము స్కూలులోని వారికే కాక బయట వారు కూడా ఆడుకునే వారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రబ్బిష్, చెత్తా చెదారంతో నింపివేసి పిల్లలకు ఆట మైదానాన్ని దూరం చేశారు స్థానిక నాయకులు. అక్కడ ప్రిన్సిపల్ వాలీబాల్ ఆట కు మైదానం సిద్ధం చేసినప్పటికీ మరుసటి దినమే రబ్బిష్ తోలించి ఇబ్బంది కలుగ జేగురు.ఆట మైదానం శుభ్రపరచి ఆట స్థలమునకు చుట్టు ప్రహరీ ఏర్పాటు చేసి రబ్బిష్ ను తోలే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఆ ఆవరణ లో 2014లో బీఈడీ కళాశాల స్థాపించేందు కై ఏర్పాటు చేసిన భవనము ఖాళీ గా ఉండి అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నవి కాబట్టి సీసీ కెమెరా ఏర్పాటు చేసి భవనంను ఆధునికరించి ఉపయోగించుకోవాల్సి ఉందన్నారు. ఐదు దశాబ్దాల చరిత్ర కలిగి ఎంతో మంది కళాకారుల కేంద్రంగా నిలిచిన జిల్లా నృత్య,సంగీత పాఠశాలకు సొంత భవనం,శిక్షకులు, సౌకర్యాలు కరువై ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రభుత్వ స్థలాల్లో వారికి భవనం ఏర్పాటు చేసి కళలను ప్రోత్సహించాలని కోరారు. నీట్ ర్యాంక్ విషయంలో తనకు అన్యాయం జరిగిందని మనస్థాపానికి గురి అయిన విద్యార్థిని ఓఎంఆర్ షీట్ కి కీ ఆన్సర్ షీట్ కి బేరుజువేస్తే దాదాపుగా 300 మార్కులు తక్కువగా వచ్చాయని విలపిస్తుంది. చొరవ తీసుకొని ఇప్పటికే మూడుసార్లు నీట్ ఎగ్జాం రాసినందున ఇకపై నీట్ రాసే అవకాశం లేనందున ఆ పాపకు పరిష్కార మార్గాలను చూపించండని మంత్రిని ఆయన కోరారు. గతవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానిక భవన నిర్మాణాలకి అనుమతులకు అల్లాడుతూ కార్పొరేటర్లు, స్థానిక నాయకులతో పీడించబడుతున్న ప్రజలకు సత్వరమే త్వరితగతిన న్యాయం చేస్తూ మంత్రి పొంగూరి నారాయణ నాయకుడంటే ఇలా ఉండాలని నిరూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ



**(షణ్ముఖ వెలుగు, తడ, ఆగస్టు 9)**

తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. తొలిసారి సందర్శనకు వచ్చిన జిల్లా అధికారులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వారికి వివరించారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, శాంతి భద్రతల అంశాలను అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలతో పాటు డైకిన్ పరిశ్రమను అధికారులు సందర్శించారు. జిల్లా అధికారుల వెంట స్థానిక పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట సీఐగా మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 9)**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా మురళీకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా గుంటూరు రేంజ్ వీఆర్‌లో పనిచేస్తూ బదిలీపై సూళ్లూరుపేట వచ్చినట్లు ఆయన మీడియాకు తెలిపారు. అసాంఘిక శక్తులను అణచివేస్తూ.. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, సర్కిల్ పరిధిలో ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానం, శాంతి భద్రతలకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసి దినోత్సవానికి తాళ్లపల్లి సర్పంచ్ పసుపులేటి హాజరు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 9)**

మండలంలోని తాళ్లపల్లి గ్రామ శివారు ఎత్తిపోతల ఆశ్రమ పాఠశాలలో ఆదివాసి దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాళ్లపల్లి సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు ఈ సందర్భంగా స్కూల్లో పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు, మాజీ జెడ్పీటిసి రెడ్డి గోపిరెడ్డి, బట్టు సత్యనారాయణ, బాణావతి వెంకటేష్ నాయక్, చింతకాయల ఆంజనేయులు, సంతోష్ కుమార్, పాఠశాల ఇంచార్జి హెచ్ఎం, వార్డెన్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి
పొంగూరు నారాయణ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 9)**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి నిజమైన ప్రజాపాలనకు నాంది పలుకుతామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో కలసి మంత్రి నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ , జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సూర్య తేజ పాల్గొన్నారు. స్వయంగా రాష్ట్ర మంత్రివర్యులు ప్రజా పరిష్కార వేదిక నిర్వహిం చడంతో అర్జీదారులు పోటెత్తారు. పడారుపల్లి చెందిన దివ్యాంగు రాలు పార్వతి అనే మహిళను దూరంగా చుసిన మంత్రి నారాయణ కలెక్టర్‌ను వెంటబెట్టుకుని స్వయంగా ఆమె వద్దకు వెళ్లి అర్జీ తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని, కేవలం మొక్కుబడిగా అర్జీలు స్వీకరించడం కాకుండా అవకాశం ఉన్నంత మేరకు ఆయా అర్జీలకు తక్షణ పరిష్కారం చూపుతున్నామన్నారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపుతున్నామని, రాష్ట్రస్థాయిలో పరిష్కార మయ్యే దరఖాస్తులను అక్కడికి పంపడం జరుగుతుందన్నారు. ఎక్కువగా రెవెన్యూ పరమైన సమస్యలు వస్తున్నాయన్నారు. అస్తవ్యస్తమైన పాలనను గాడిలో పెట్టి ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపి నిజమైన ప్రజా పరిపాలనకు నాంది పలుకుతా మన్నారు. జగనన్న లేఅవుట్ లలో జరిగిన అక్రమాలపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని, అదేవిధంగా నెల్లూరు మున్సిపల్ కార్యాలయం, జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం లో జరిగిన ఫోర్జరీ సంఘటనలపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని పాత్రికేయుల ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఇ కృష్ణమోహన్, డిపిఓ సుస్మిత, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద, డీఈవో రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రావణ శుక్రవారం సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ప్రత్యేక పూజలు

మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు అందజేత





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 9)**

మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆలయ నిర్మాణదాత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాధవి దంపతులు శుక్రవారం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు.

## కాబోయే దంపతులను ఆశీర్వదించిన టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 9)**

పొదిలి పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో శుక్రవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ సోదరి నీతు కుమారి, రాజ్ కుమార్ ల నిశ్చయ తాంబూలాల వేడుక అంగరంగ వైభవంగా సాగింది. ఈ వేడుకకు టీడీపీ రాష్ట్ర పరిశీలకులు, శాసనాల వీరబ్రహ్మం హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## రాపూరు ఎస్ఐగా మోర్ల శివశంకర్

**(షణ్ముఖ వెలుగు, రావూరు, ఆగస్టు 9)**

రాపూరు నూతన ఎస్ఐగా మోర్ల శివశంకర్ నియమితులయ్యారు. నెల్లూరు సౌత్ ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో రాపూరు ఎస్ఐగా నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీచేశారు.



## మన్నేటి కోటని అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు
పులివర్తి బసవ నాయుడు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 9)**



మండల పరిధిలోని మన్నేటికోట సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు అభివృద్ధికి బాటలు వేస్తానని శుక్రవారం ప్రకటనలో తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఒక శుభపరిణామమని ఆయన తెలియజేస్తూ. తెలుగుదేశం పార్టీ నన్ను గుర్తించి సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా నన్ను నియమించిన నారా చంద్రబాబునాయుడుకి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని అలాగే మన్నేటికోటలో నన్ను ఆదరించి అభిమానించి సర్పంచ్‌గా నన్ను గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ మన్నేటికోటనీ ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.